


# కెరటం న్యూస్

(సామాన్యుడి ఆయుధం)




Published from.. Hyderabad, Khammam, Warangal, Nalgonda

సంపుటి : 05 సంచిక : 74 | బుధవారం 15 ఏప్రిల్ 2026 | ఎడిటర్ : వనం నాగయ్య | పేజీలు : 4 ఫోన్ : 9441877695

## నేడు సాయంత్రం ఢిల్లీకి సీఎం రేవంత్ రెడ్డి

### డిలిమినేషన్‌పై 'ఇండియా' కూటమి నేతలతో చర్చలు!


2 లో

**న్యూస్ డెస్క్, 14 ఏప్రిల్ (కెరటం న్యూస్):** ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నేడు సాయంత్రం దేశ రాజధాని ఢిల్లీ కి వెళ్లనున్నారు. ఈ పర్యటనలో ఆయన జాతీయ రాజకీయాలకు సంబంధించి పలు కీలక అంశాలపై చర్చించనున్నట్లుగా సమాచారం. ముఖ్యంగా నియోజకవర్గాల పునర్విభజన అంశంపై ఆయన ప్రత్యేక దృష్టి సారించనున్నారు.తాజాగా కేంద్ర ప్రభుత్వం చేపట్టబోయే నియోజకవర్గాల పునర్విభజన వల్ల దక్షిణాది రాష్ట్రాలు, ముఖ్యంగా తెలంగాణకు జరగబోయే నష్టంపై రేవంత్ రెడ్డి ఇప్పటికే ఆందోళన వ్యక్తం చేశారు. ఈ నేపథ్యంలో ఢిల్లీలో 'ఇండియా' కూటమికి చెందిన కీలక నేతలతో ఆయన సమావేశమయ్యే అవకాశం ఉంది. పునర్విభజన ప్రక్రియలో జనాభా ప్రాతిపదికన కాకుండా, అభివృద్ధిని పరిగణనలోకి తీసుకోవాలనే డిమాండ్‌పై ఉమ్మడి పోరాటం చేసే అంశం, మహిళా రిజర్వేషన్ బిల్లుపై ఈ భేటీలో చర్చించనున్నట్లుగా తెలుస్తోంది.

## ఆర్టీసీని కాపాడుకుందాం.. సమ్మె విరమించండి

### మంత్రి పొన్నం ప్రభాకర్ కీలక పిలుపు


2 లో

**న్యూస్ డెస్క్, 14 ఏప్రిల్ (కెరటం న్యూస్):** ఆర్టీసీ సంస్థను కాపాడుకోవాల్సిన బాధ్యత అందరిపై ఉందని, ప్రస్తుత పరిస్థితుల్లో సమ్మె నిర్ణయం సరైంది కాదని రాష్ట్ర రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ అన్నారు. ఈ మేరకు మంగళవారం ఆయన కీలక ప్రకటన విడుదల చేశారు. ఆర్టీసీ కార్మికుల సమస్యలను సామరస్యపూర్వకంగా పరిష్కరించేందుకు ప్రభుత్వం సిద్ధంగా ఉందని మంత్రి పొన్నం స్పష్టం చేశారు. ఆర్టీసీని ప్రభుత్వంలో విలీనం చేసే అంశంపై గత ప్రభుత్వం హడావిడిగా నిర్ణయం తీసుకుందని మంత్రి విమర్శించారు. ప్రస్తుతం ఈ అంశంపై ఆర్థిక శాఖ ముఖ్య కార్యదర్శి నేతృత్వంలోని ఉన్నత స్థాయి కమిటీ అధ్యయనం చేస్తోందని, సంస్థ ఆర్థిక స్థితిగతులను బట్టి కమిటీ నివేదిక ఇస్తుందని తెలిపారు. విలీనం, కార్మిక సంఘాల గుర్తింపు మినహా మిగిలిన అన్ని సమస్యలపై చర్చించడానికి తమ ప్రభుత్వం సిద్ధంగా ఉందని, తన తలుపులు ఎల్లప్పుడూ తెరిచే ఉంటాయని ఆయన హామీ ఇచ్చారు.

## తమిళనాడు ఎన్నికలకు

### మేనిఫెస్టో విడుదల చేసిన బీజేపీ


2 లో

## ఆ నల్లికుట్లోళ్లను గోతిలో పాతి పెట్టండి

### అంబేద్కర్ జయంతి వేడుకల్లో సీఎం హాట్ కామెంట్స్

- గాంధీ-అంబేద్కర్ దేశానికి రెండు కళ్లే
- విద్యే సమానత్వానికి మార్గం
- ఆర్టికల్ 3తో తెలంగాణ సాధ్యం
- ఉద్యమంలో బడుగు వర్గాల పాత్ర
- గద్దర్, అందెశ్రీకు సీఎం గుర్తింపు
- దళితులకు ప్రాతినిధ్యం పెరిగింది
- గత పాలనపై సీఎం విమర్శలు
- కుట్రలపై సీఎం హెచ్చరికలు
- బీజేపీపై సీఎం ఆరోపణలు




**న్యూస్ డెస్క్, 14 ఏప్రిల్ (కెరటం న్యూస్):** రక్తం చిందకుండా యుద్ధాన్ని గెలవచ్చని మహాత్మాగాంధీ నిరూపిస్తే, ఆ గొప్ప దేశాన్ని అద్భుతంగా పరిపాలించి ప్రపంచ దేశాలకే ఆదర్శంగా నిలుపొచ్చువచ్చని నిరూపించింది డా.బిఆర్ అంబేద్కర్ అని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అన్నారు. దళితులు, గిరిజనులు, ఆదివాసీలు, బలహీన వర్గాలు, మైనారిటీలు, మహిళలకు సమాన అవకాశాలు ఇవ్వడం ద్వారా ఈ దేశాన్ని అభివృద్ధి వైపు నడపవచ్చని చెప్పిన మార్గదర్శి, ప్రపంచ మేధావి అంబేద్కర్ అన్నారు. ఈ దేశానికి రెండు కళ్లలో ఒకటి మహాత్మగాంధీ అయితే మరో కన్ను డా.బిఆర్ అంబేద్కర్ అన్నారు. రాజ్యాంగ నిర్మాత డా.బిఆర్ అంబేద్కర్ జయంతి సందర్భంగా మంగళవారం ట్యాంక్ బండ్ వద్ద అంబేద్కర్ విగ్రహానికి మంత్రులతో కలిసి సీఎం పూలమాల వేసి నివాళి అర్పించారు. అనంతరం అక్కడ ప్రభుత్వ ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమంలో మాట్లాడారు.

**అంబేద్కర్ వల్లే తెలంగాణ ఏర్పాటు:**

విద్య ఒక్కటే అన్ని సమస్యలకు పరిష్కారం చూపుతుందని, ఈ విద్య ద్వారానే సమాజంలో సముచిత స్థానం, గౌరవం ఇస్తుందని సంపూర్ణంగా నమ్మారన్నారు. ప్రపంచ దేశాలలోని పేరెన్నిక గల యూనివర్సిటీల్లో చదివి వచ్చిన అంబేద్కర్ ఆలోచన విధానమే ఇవాళ భారతదేశం ఆలోచన అన్నారు. అంబేద్కర్ ఆలోచన విధానమే ప్రజాపాలన విధానం అని, తెలంగాణ రాష్ట్రం రావడానికి ప్రధాన కారణం అంబేద్కర్ రాజ్యాంగంలో పెట్టిన ఆర్టికల్ 3 అని చెప్పారు. తెలంగాణ ఉద్యమంలో బడుగు బలహీన వర్గాల పిల్లలే ముందుండి ప్రత్యేక పాత్ర పోషించారు. అంబేద్కర్?తో పాటు ఇవాళ గద్దర్?ను గుర్తు చేసుకోవాలన్నారు. గద్దర్ తన కాలికి గజ్జె కట్టి గొంగడి భుజాన వేసి తెలంగాణ పల్లెల్లో ఉద్యమాన్ని ఉవ్వెత్తున ఎగిసేలా చేశారు. ఈ చరిత్రను సమాజం మరిచిపోతుందని ఎవరైనా అనుకుంటే అది వారి భ్రమే అవుతుందన్నారు. అందెశ్రీ రచించిన జయ జయహే తెలంగాణ గీతం ఈ నినాదం రణనినాదమై తెలంగాణ పల్లెల్లో మార్మోగి రాష్ట్రాన్ని సాధించుకునేలా చేసిందని ఈ గీతమే ఇప్పుడు రాష్ట్ర గీతంగా అవతరించిందన్నారు.

**గత ప్రభుత్వంలో దళితులంటే ఓర్వలేదు:**

తెలంగాణ వచ్చిన మొదటి పదేళ్లలో ఉద్యమంలో ముందున్న వారి పరిస్థితి ఎలా ఉంది? గద్దర్, అందెశ్రీ లాంటి వారి పరిస్థితి ఎలా ఉందని ఆలోచించాలన్నారు. గత పాలకులు ఎన్నికల్లో ఏదేదో హామీలు ఇచ్చారు. కానీ మంత్రివర్గంలో దళితులు, గిరిజనులకు వారిచ్చిన ఇచ్చిన స్థానం ఏంటో ఒక్కసారి ఆలోచన చేయాలన్నారు. ఆనాడు మంత్రి వర్గంలో ఏ జాతికి ఎంత స్థానం ఉంది? ఈనాడు మంత్రి వర్గంలో ఎంత స్థానం ఉందో మీరే లెక్క చెప్పాలన్నారు. ఒక స్పీకర్‌తో పాటు నలుగురు మంత్రులు, విప్?లలో దళితులు, గిరిజనులకు ఇంతటి ప్రాతినిధ్యం ఉమ్మడి రాష్ట్రంలోనైనా దక్కలేదన్నారు. భట్టి విక్రమార్క సీఎల్పీ లీడర్‌గా ఉంటే ఓర్వలేక అవమానకర రీతిలో అతడిని తొలగించిన చరిత్ర మన కళ్లముందే ఉందన్నారు. దళిత బిడ్డ బడ్జెట్ ప్రవేశపెడితే అవమానకరంగా మాట్లాడుతున్నారు. ఒక దళిత బిడ్డ ఆర్థిక మంత్రిగా, వైద్యఆరోగ్యశాఖ మంత్రిగా, విద్యుత్ శాఖ మంత్రిగా ఉండకూడదా? ఒక దళిత బిడ్డను అధ్యక్ష అని పిలవాల్సి వస్తుందని కొంత మంది అసెంబ్లీకే రావడం లేదంటే దళితుల పట్ల గౌరవం ఏపాటిదో ఓ సారి ఆలోచన చేయాలన్నారు. అందువల్ల వారి చేత మోసం, అవమానానికి గురైందో అదే జాతి బిడ్డను అధ్యక్ష నాకు మైక్ ఇవ్వమని అడిగే పరిస్థితి ప్రజా ప్రభుత్వం కల్పించిందన్నారు. 110 ఏళ్ల చరిత్ర కలిగిన ఉస్మానియా యూనివర్సిటీ, అంబేద్కర్ ఓపెన్ యూనివర్సిటీ వైస్ చాన్స్ లర్ గా దళితులకు అవకాశం ఇచ్చామన్నారు.


మిగతాది 2 లో

## బిహార్ కొత్త సీఎంగా సామ్రాట్ చౌదరీ


2 లో

## విద్యార్థులకు అలర్ట్

### మే తొలి వారంలో టెన్త్ ఫలితాలు!


2 లో

**న్యూస్ డెస్క్, 14 ఏప్రిల్ (కెరటం న్యూస్):** తెలంగాణ రాష్ట్రంలోని పదో తరగతి విద్యార్థులకు అలర్ట్. ఈ పదో తరగతి పరీక్షలకు సంబంధించిన ఫలితాల అప్డేట్ వచ్చేసింది. తెలంగాణ రాష్ట్రంలో 10వ తరగతి పరీక్షలు ముగియగా, ఈ ఫలితాలను రిలీజ్ చేసేందుకు విద్యాశాఖ కసరత్తులు ప్రారంభించింది. మే మొదటి వారంలోనే ఈ ఫలితాలు వస్తాయని ప్రాథమిక సమాచారం అందుతోంది. పరీక్షలు కొనసాగుతుండగానే సమాంతరంగా పదో తరగతి ఆన్సర్ సీట్ల వాల్యుయేషన్ నిర్వహించారు.

## ఇంటర్ రిజల్ట్స్ ఎఫెక్ట్

### మూడు రోజుల్లో 13 మంది బలవన్మరణం!


2 లో

**న్యూస్ డెస్క్, 14 ఏప్రిల్ (కెరటం న్యూస్):** తెలంగాణ ఇంటర్మీడియట్ ఫలితాలు విద్యార్థుల ఆత్మహత్యల కు కారణం అవుతున్నాయి. ఈ ఫలితాలు విడుదలైన నాటి నుంచి రాష్ట్రంలో విద్యార్థుల వరుస ఆత్మహత్యలు తీవ్ర ఆందోళన కలిగిస్తున్నాయి. పరీక్షల్లో ఫెయిల్ అయ్యామని మనస్తాపంతో గత మూడు రోజుల్లోనే రాష్ట్రవ్యాప్తంగా మొత్తం 13 మంది విద్యార్థులు బలవన్మరణానికి పాల్పడ్డారు

## అమరావతిలో క్వాంటమ్ విప్లవం

### దేశంలోనే తొలి ఓపెన్ యాక్సెస్ కంప్యూటర్ కేంద్రం

న్యూస్ డెస్క్, 14 ఏప్రిల్ (కెరటం న్యూస్): భారతదేశ సాంకేతిక చరిత్రలో ఆంధ్రప్రదేశ్ మరో మైలురాయిని అధిగమించనుంది. అమరావతి వేదికగా 'అమరావతి క్వాంటమ్ రిఫరెన్స్ ఫెసిలిటీస్' పేరుతో దేశంలోనే మొట్టమొదటి ఓపెన్ యాక్సెస్ క్వాంటమ్ కంప్యూటర్ల కేంద్రాన్ని ప్రభుత్వం ఏర్పాటు చేస్తోంది. పూర్తిగా స్వదేశీ పరిజ్ఞానంతో భారతదేశంలోనే రూపకల్పన, అభివృద్ధి, నిర్మాణం జరుపుకుంటున్న ఈ కేంద్రం, భావితరాల సాంకేతిక అవసరాలకు చిరునామాగా మారనుంది.

చంద్రబాబు నాయుడు విజన్.. సాంకేతికతకు వారధి

టెక్నాలజీ వినియోగంలో ఎప్పుడూ ముందుండే ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, గతంలో ఉమ్మడి రాష్ట్రాన్ని ఐటీ హబ్‌గా మార్చినట్లే, ఇప్పుడు ఏపీని క్వాంటమ్ హబ్‌గా మార్చేందుకు కృషి చేస్తున్నారు. క్వాంటమ్ కంప్యూటింగ్ భవిష్యత్తును ముందుగానే పసిగట్టిన ఆయన, ప్రపంచస్థాయి సంస్థలతో చర్చలు జరిపి ఈ ప్రాజెక్టును అమరావతికి తీసుకొచ్చారు. స్టార్టప్‌లు, పరిశోధకులు, పారిశ్రామికవేత్తలకు అత్యున్నత స్థాయి కంప్యూటింగ్ సదుపాయాలను అందుబాటులోకి తేవడం ద్వారా రాష్ట్రాన్ని నాలెడ్జ్ ఎకానమీగా తీర్చిదిద్దాలని ఆయన పట్టుదలతో ఉన్నారు.



2 లో

కెరటం న్యూస్ (సామాన్యుడి ఆయుధం)



# ఆ నల్లికుట్లోళ్లను గోతిలో పాతి పెట్టండి అంబేద్కర్ జయంతి వేడుకల్లో సీఎం హాట్ కామెంట్స్

**న్యూస్ డెస్క్, 14 ఏప్రిల్ (కెరటం న్యూస్):** రక్తం చిందకుండా యుద్ధాన్ని గెలవచ్చని మహాత్మాగాంధీ నిరూపిస్తే, ఆ గొప్ప దేశాన్ని అద్భుతంగా పరిపాలించి ప్రపంచ దేశాలకే ఆదర్శంగా నిలుపొచ్చువచ్చని నిరూపించింది డా.బిఆర్ అంబేద్కర్ అని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అన్నారు. దళితులు, గిరిజనులు, ఆదివాసీలు, బలహీన వర్గాలు, మైనారిటీలు, మహిళలకు సమాన అవకాశాలు ఇవ్వడం ద్వారా ఈ దేశాన్ని అభివృద్ధి వైపు నడపవచ్చని చెప్పిన మార్గదర్శి, ప్రపంచ మేధావి అంబేద్కర్ అన్నారు. ఈ దేశానికి రెండు కళ్లలో ఒకటి మహాత్మగాంధీ అయితే మరో కన్ను డా.బిఆర్ అంబేద్కర్ అన్నారు. రాజ్యాంగ నిర్మాత డా.బిఆర్ అంబేద్కర్ జయంతి సందర్భంగా మంగళవారం ట్యాంక్ బండ్ వద్ద అంబేద్కర్ విగ్రహానికి మంత్రులతో కలిసి సీఎం పూలమాల వేసి నివాళి అర్పించారు. అనంతరం అక్కడ ప్రభుత్వ ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమంలో మాట్లాడారు.

అంబేద్కర్ వల్లే తెలంగాణ ఏర్పాటు:

విద్య ఒక్కటే అన్ని సమస్యలకు పరిష్కారం చూపుతుందని, ఈ విద్య ద్వారానే సమాజంలో సముచిత స్థానం, గౌరవం ఇస్తుందని సంపూర్ణంగా నమ్మారన్నారు. ప్రపంచ దేశాలలోని పేరెన్నిక గల యూనివర్సిటీల్లో చదివి వచ్చిన అంబేద్కర్ ఆలోచన విధానమే ఇవాళ భారతదేశం ఆలోచన అన్నారు. అంబేద్కర్ ఆలోచన విధానమే ప్రజాపాలన విధానం అని, తెలంగాణ రాష్ట్రం రావడానికి ప్రధాన కారణం అంబేద్కర్ రాజ్యాంగంలో పెట్టిన ఆర్టికల్ 3 అని చెప్పారు. తెలంగాణ ఉద్యమంలో బడుగు బలహీన వర్గాల పిల్లలే ముందుండి ప్రత్యేక పాత్ర పోషించారు. అంబేద్కర్?తో పాటు ఇవాళ గద్దర్‌ను గుర్తు చేసుకోవాలన్నారు. గద్దర్ తన కాలికి గజ్జె కట్టి గొంగడి భుజాన వేసి తెలంగాణ పల్లెల్లో ఉద్యమాన్ని ఉవ్వెత్తున ఎగిసేలా చేశారు. ఈ చరిత్రను సమాజం మరిచిపోతుందని ఎవరైనా అనుకుంటే అది వారి భ్రమే అవుతుందన్నారు. అందెశ్రీ రచించిన జయ జయహే తెలంగాణ గీతం ఈ నినాదం రణనినాదమై తెలంగాణ పల్లెల్లో మార్మోగి రాష్ట్రాన్ని సాధించుకునేలా చేసిందని ఈ గీతమే ఇప్పుడు రాష్ట్ర గీతంగా అవతరించిందన్నారు.

గత ప్రభుత్వంలో దళితులంటే ఓర్వలేదు:

తెలంగాణ వచ్చిన మొదటి పదేళ్లలో ఉద్యమంలో ముందున్న వారి పరిస్థితి ఎలా ఉంది? గద్దర్, అందెశ్రీ లాంటి వారి పరిస్థితి ఎలా ఉందని ఆలోచించాలన్నారు. గత పాలకులు ఎన్నికల్లో ఏదేదో హామీలు ఇచ్చారు. కానీ మంత్రివర్గంలో దళితులు, గిరిజనులకు వారిచ్చిన ఇచ్చిన స్థానం ఏంటో ఒక్కసారి ఆలోచన చేయాలన్నారు. ఆనాడు మంత్రి వర్గంలో ఏ జాతికి ఎంత స్థానం ఉంది? ఈనాడు మంత్రి వర్గంలో ఎంత స్థానం ఉందో మీరే లెక్క చెప్పాలన్నారు. ఒక స్పీకర్‌తో పాటు నలుగురు మంత్రులు, విప్?లలో దళితులు, గిరిజనులకు ఇంతటి ప్రాతినిధ్యం ఉమ్మడి రాష్ట్రంలోనైనా దక్కలేదన్నారు. భట్టి విక్రమార్క సీఎల్పీ లీడర్‌గా ఉంటే ఓర్వలేక అవమానకర రీతిలో అతడిని తొలగించిన చరిత్ర మన కళ్లముందే ఉందన్నారు. దళిత బిడ్డ బడ్జెట్ ప్రవేశపెడితే అవమానకరంగా మాట్లాడుతున్నారు. ఒక దళిత బిడ్డ ఆర్థిక మంత్రిగా, వైద్యఆరోగ్యశాఖ మంత్రిగా, విద్యుత్ శాఖ మంత్రిగా ఉండకూడదా? ఒక దళిత బిడ్డను అధ్యక్ష అని పిలవాల్సి వస్తుందని కొంత మంది అసెంబ్లీకే రావడం లేదంటే దళితుల పట్ల గౌరవం ఏపాటిదో ఓ సారి ఆలోచన చేయాలన్నారు. అందువల్ల వారి చేత మోసం, అవమానానికి గురైందో అదే జాతి బిడ్డను అధ్యక్ష నాకు మైక్ ఇవ్వమని అడిగే పరిస్థితి ప్రజా ప్రభుత్వం కల్పించిందన్నారు. 110 ఏళ్ల చరిత్ర కలిగిన ఉస్మానియా యూనివర్సిటీ, అంబేద్కర్ ఓపెన్ యూనివర్సిటీ వైస్ చాన్స లర్ గా దళితులకు అవకాశం ఇచ్చామన్నారు.

వారిని గోతిలో పెట్టే బాధ్యత మీదే:

దళితులు, గిరిజనులు, బడుగు బలహీన వర్గాల ప్రజలే ఈ దేశం భారతం భవిష్యత్, సంపద అని ప్రజా ప్రభుత్వం గుర్తించింది. అందుకే అన్ని రకాలుగా ప్రోత్సహించడానికే ప్రభుత్వ పరంగా అన్ని రకాలుగా ప్రయత్నాలు చేస్తున్నామన్నారు. ఈ ప్రయత్నాల వల్లే గత పదేళ్ల పాలన, ఈ రెండేళ్ల మా పాలన చూసి ఉప ఎన్నికలు, పంచాయతీ, మున్సిపల్ ఎన్నికల్లో ప్రజలుమాకు పట్టం కడుతుంటే చూసి ఓర్వలేక కుట్రలు, తప్పుడు ప్రచారాలు చేస్తున్నారని ధ్వజమెత్తారు. మేము ఇందిరమ్మ ఇండ్లలో మెజారిటీ వాటా దళితులు, గిరిజనులకు ఉందనేది నిజం కాదా? మేము వచ్చాక 67 వేలకు పైగా ఇచ్చిన ప్రభుత్వ ఉద్యోగాల్లో 87 శాతం ఎస్సీ, ఎస్టీ, బీసీ మైనారిటీ బిడ్డలకే ఉద్యోగాలు దక్కాయన్నారు. గతంలో జరిగిన అప్పులు, తప్పులను సరిదిద్దుకుంటూ మేము ముందుకు వెళ్తుంటే కొంత మంది వెనకాల నుంచి కుట్రలు చేస్తూ గోతులు తవ్వుతున్నారు. అలాంటి వారిని అదే గోతిలో పాతిపెట్టే బాధ్యత మీరు తీసుకోండి. ముందు వైపు నేను చూసుకుంటా. వెనకాల గోతులు తవ్వే వారిని, నక్కజిత్తులోలను, నల్లికుట్లోలను మీరే ఏదో ఒకటి చేయాలన్నారు. లేదంటే మంచి లక్ష్యంతో పని చేస్తుంటే నష్టం జరుగుతుందన్నారు. గత పాలకులు అంబేద్కర్ కు జయంతి, వర్ధంతికి ఎన్నిసార్లు నివాళి అర్పించారో అర్థం చేసుకోవాలన్నారు.

బీజేపీ కుట్రలు:

నియోజకవర్గాల పునర్విభజన విషయంలో బీజేపీ కుట్రలు చేస్తోందని సీఎం ధ్వజమెత్తారు. దక్షిణాది రాష్ట్రాలకు అన్యాయం చేసే కుట్ర చేస్తున్నారని 50 శాతం ప్రాతిపదికన పెంచుతామని దక్షిణాది రాష్ట్రాల సీట్ల కోటా తగ్గించాలని చూస్తున్నారన్నారు. దక్షిణాది రాష్ట్రాలలో మహిళలు, ఎస్సీ, ఎస్టీలకు అన్యాయం జరుగుతుందని ఈ చిన్న లెక్క కేంద్ర మంత్రులుగా ఉన్నవాళ్ళకి తెలియడం లేదా? అని ప్రశ్నించారు. రాజ్యాధికారం అంతిమ లక్ష్యం అని అంబేద్కర్ చెప్పారని దక్షిణాది రాష్ట్రాల్లో ప్రో రేటా ప్రకారం సీట్ల పెంపు కోసం మనం పోరాటం చేయాల్సిన అవసరం ఉందన్నారు. మంచి పనికి మా ప్రభుత్వం ముందుంటుందని ఈ ప్రభుత్వం మీది.. ఈ ప్రభుత్వాన్ని కాపాడుకునే బాధ్యత మీదన్నారు.

# తమిళనాడు ఎన్నికలకు మేనిఫెస్టో విడుదల చేసిన బీజేపీ

**న్యూస్ డెస్క్, 14 ఏప్రిల్ (కెరటం న్యూస్):** తమిళనాడు అసెంబ్లీ ఎన్నికల ప్రచారం జోరుగా సాగుతోంది. ఇందులో భాగంగా భారతీయ జనతా పార్టీ (బీజేపీ) మంగళవారం తన ఎన్నికల మేనిఫెస్టోను విడుదల చేసింది. ఏఐఏడీఎంకే నేతృత్వంలోని ఎన్డీయే కూటమిలో భాగంగా 27 స్థానాల్లో బీజేపీ పోటీ చేస్తున్న విషయం తెలిసిందే. ఈ క్రమంలో ఓటర్లను ఆకట్టుకునేలా భారీ హామీలను గుప్పించింది. మహిళా సాధికారత, మౌలిక సదుపాయాల కల్పన, హిందూ ధర్మ పరిరక్షణే లక్ష్యంగా ఈ మేనిఫెస్టోను రూపొందించారు. ఈ సందర్భంగా బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు నైనార్ నాగేంద్రన్ మాట్లాడుతూ.. తమిళనాడులో డీఎంకే ఫాసిస్ట్ పాలనకు చరమగీతం పాడుతామని, కూటమి ప్రభుత్వం రావడం ఖాయమని ధీమా వ్యక్తం చేశారు.

మహిళా ఓటర్లే లక్ష్యంగా భారీ వరాలు

తన మిత్రపక్షం ఏఐఏడీఎంకే బాటలోనే నడుస్తూ, బీజేపీ కూడా ప్రతి ఇంటిలోని మహిళా యజమానురాలికి నెలకు 2,000 ఆర్థిక సాయం అందజేస్తామని హామీ ఇచ్చింది. దీనితో పాటు ప్రతి ఇంటికి ఒకేసారి 10,000 నగదును కూడా అందజేస్తామని ప్రకటించింది. పండుగ కానుకలుగా పొంగల్, తమిళ ఉగాది (పుత్తాండు), దీపావళి సందర్భాల్లో ఏడాదికి మూడు గ్యాస్ సిలిండర్లను ఉచితంగా పంపిణీ చేస్తామని పేర్కొంది. మహిళల రక్షణ కోసం బస్సులు, పాఠశాలలు, విశ్వవిద్యాలయాల్లో 100% సీసీటీవీల ఏర్పాటు, జీరో-ఎఫ్ఐఆర్ రిపోర్టింగ్, ఫాస్ట్ ట్రాక్ కోర్టులను ఏర్పాటు చేస్తామని వెల్లడించింది.

హిందుత్వ ఎజెండా, అభివృద్ధి మంత్రం

తమిళనాడులో హిందూ ఓటర్లను ఆకర్షించేలా.. భగవాన్ మురుగన్ గౌరవార్థం తైపూసం పండుగను రాష్ట్ర పండుగగా ప్రకటిస్తామని బీజేపీ హామీ ఇచ్చింది. తిరుపరంకుండ్రం కొండపై కార్తీక దీపం వెలిగించే సంప్రదాయాన్ని పునరుద్ధరించి, దానికి పూర్తి రక్షణ కల్పిస్తామని స్పష్టం చేసింది. ఇక మౌలిక సదుపాయాల విషయానికి వస్తే.. చెన్నై-బెంగళూరు, చెన్నై-హైదరాబాద్ మధ్య హైస్పీడ్ రైల్ కారిడార్లు, కోయంబత్తూరు-తిరుప్పూర్-సేలం ఆర్ఆర్ టీఎస్ ప్రాజెక్టులతో పాటు చెన్నై నుంచి ఢిల్లీ, ముంబై, కోల్‌కతా నగరాలకు స్లీపర్ వందే భారత్ రైళ్లను అందుబాటులోకి తెస్తామని మేనిఫెస్టోలో పొందుపరిచింది. ఈ ఎన్నికల మేనిఫెస్టో బీజేపీ పార్టీ ఎన్ని సీట్లను సాధించి పెడుతుందో తెలియాలంటే వేచి చూడాల్సిందే.

# నేడు సాయంత్రం ఢిల్లీకి సీఎం రేవంత్ రెడ్డి

## డిలిమినేషన్‌పై 'ఇండియా' కూటమి నేతలతో చర్చలు!



**న్యూస్ డెస్క్, 14 ఏప్రిల్ (కెరటం న్యూస్):** ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నేడు సాయంత్రం దేశ రాజధాని ఢిల్లీ కి వెళ్లనున్నారు. ఈ పర్యటనలో ఆయన జాతీయ రాజకీయాలకు సంబంధించి పలు కీలక అంశాలపై చర్చించనున్నట్లుగా సమాచారం. ముఖ్యంగా నియోజకవర్గాల పునర్విభజన అంశంపై ఆయన ప్రత్యేక దృష్టి సారించనున్నారు. తాజాగా కేంద్ర ప్రభుత్వం చేపట్టబోయే నియోజకవర్గాల పునర్విభజన వల్ల దక్షిణాది రాష్ట్రాలు, ముఖ్యంగా తెలంగాణకు జరగబోయే నష్టంపై రేవంత్ రెడ్డి ఇప్పటికే ఆందోళన వ్యక్తం చేశారు. ఈ నేపథ్యంలో ఢిల్లీలో 'ఇండియా' కూటమికి చెందిన కీలక నేతలతో ఆయన సమావేశమయ్యే అవకాశం ఉంది. పునర్విభజన ప్రక్రియలో జనాభా ప్రాతిపదికన కాకుండా, అభివృద్ధిని పరిగణనలోకి తీసుకోవాలనే డిమాండ్‌పై ఉమ్మడి పోరాటం చేసే అంశం, మహిళా రిజర్వేషన్ బిల్లుపై ఈ భేటీలో చర్చించనున్నట్లుగా తెలుస్తోంది. జనాభాకు 50 వాతం, జీఎస్‌డీపీ 50 శాతం తీసుకుని నియోజకవర్గాల పునర్విభజన చేయాలని ఇప్పటికే సీఎం రేవంత్ రెడ్డి కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేసిన విషయం తెలిసిందే.

అదేవిధంగా రాష్ట్రానికి సంబంధించిన పెండింగ్ నిధులు, ఇతర అభివృద్ధి పనులపై కూడా కేంద్ర మంత్రులను కలిసే అవకాశం ఉందని తెలుస్తోంది. ఐదు రాష్ట్రాల్లో ఎన్నికలు, జాతీయ స్థాయిలో కాంగ్రెస్ పార్టీ అనుసరించాల్సిన వ్యూహాలపై కూడా పార్టీ అధిష్టానంతో రేవంత్ రెడ్డి చర్చించబోతున్న నేపథ్యంలో ఈ పర్యటన ఆసక్తికరంగా మారింది.

# ఎక్కడ డిక్లరేషన్ ఇచ్చారో అక్కడే సభలు..

## బిఆర్ఎస్ కార్యాచరణ ప్రకటించిన కేటీఆర్



**న్యూస్ డెస్క్, 14 ఏప్రిల్ (కెరటం న్యూస్):** తెలంగాణలో రాజకీయాలు ఆసక్తిగా మారుతున్నాయి. రాబోయే అసెంబ్లీ ఎన్నికల కోసం ప్రధాన పార్టీలు ఇప్పటి నుంచే ఎత్తులకుపై ఎత్తులు వేస్తున్నాయి. ఈ నేపథ్యంలో వచ్చే అసెంబ్లీ ఎన్నికలే లక్ష్యంగా రాబోయే రెండేళ్లకు బీఆర్ఎస్ పార్టీ కార్యాచరణపై ఆ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ కీలక వ్యాఖ్యలు చేశారు. మంగళవారం తెలంగాణ భవన్‌లో జరిగిన అంబేద్కర్ జయంతి వేడుకల్లో కేటీఆర్ పాల్గొన్నారు. అంబేద్కర్ చిత్రపటానికి నివాళి అర్పించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ఏప్రిల్ 20న జగిత్యాలలో జరిగే బహిరంగ సభకు కేసీఆర్ హాజరు కాబోతున్నారని ఏప్రిల్ 27న పార్టీ ఆవిర్భావ దినోత్సవం ఈ రెండు కార్యక్రమాలు అయ్యాక మే, జూన్ నెల నుంచి కాంగ్రెస్ ప్రభుత్వంపై పోరాటాలను ట్రాక్ ఎక్కించబోతున్నట్లు వెల్లడించారు. తొలుత ఎస్సీ, ఎస్టీలతోనే మొదలు పెట్టబోతున్నట్లు స్పష్టం చేశారు. కాంగ్రెస్ నాయకులు డిక్లరేషన్లు ప్రకటించి ప్రజలను మోసం చేసిందని ఈ విషయాన్ని గుర్తు చేసేలా ఏయే ప్రాంతాల్లో డిక్లరేషన్లు ప్రకటించారో అదే ప్రాంతంలో ఆ డిక్లరేషన్లను గుర్తు చేస్తూ సభలు పెట్టబోతున్నట్లు వెల్లడించారు.

అంబేద్కర్ ను కాంగ్రెస్ రాజకీయాలకు వాడుకుంది:

అంబేద్కర్ బాటలో తెలంగాణ సాధించామని కేటీఆర్ అన్నారు. కాంగ్రెస్ పార్టీ అంబేద్కర్ ను తన రాజకీయాల కోసం వాడుకుందని, రెండు సార్లు పార్లమెంట్ కు రాకుండా అడ్డుకున్నారని ఆరోపించారు. అంబేద్కర్‌కు భారతరత్న ఇవ్వలేదని కనీసం పార్లమెంట్ లో ఆయన ఫోటో కూడా పెట్టలేదన్నారు. 125 అడుగుల విగ్రహాన్ని సంకెళ్లతో బంధిస్తే మేము ఆరోజు వార్నింగ్ ఇస్తే ఈరోజు అంబేద్కర్ విగ్రహం దగ్గర గేట్లు తెరుచుకున్నాయన్నారు. కాంగ్రెస్ ది అరాచక, మూర్ఖపు ప్రభుత్వం అని ఎస్సీ, ఎస్టీలను కాంగ్రెస్ మోసం చేసిందన్నారు. వెయ్యి గురుకులాల్లో మరణ మృదంగం మోగుతోందన్నారు.

# బిహార్ కొత్త సీఎంగా సామ్రాట్ చౌదరీ



**న్యూస్ డెస్క్, 14 ఏప్రిల్ (కెరటం న్యూస్):** నితీశ్ కుమార్ రాజీనామాతో బిహార్ నెక్స్ట్ సీఎం ఎవరు అనే సస్పెన్స్ కు తెరపడింది. బీహార్ కొత్త ముఖ్యమంత్రిగా సామ్రాట్ చౌదరి పేరు అధికారికంగా ఖరారైంది. నేడు ఆయన ముఖ్యమంత్రిగా ప్రమాణ స్వీకారం చేయబోతున్నారు. దీంతో బీజేపీ నుంచి బిహార్ కు ముఖ్యమంత్రిగా పదవి చేపట్టబోతున్న తొలి నేతగా సామ్రాట్ రికార్డు సృష్టించబోతున్నారు. 21 ఏళ్లు బిహార్ రాష్ట్రానికి ముఖ్యమంత్రిగా చేసిన నితీశ్ కుమార్ ఇటీవల రాజ్యసభకు ఎన్నికయ్యారు. ఈ నేపథ్యంలో మంగళవారం ఆయన ముఖ్యమంత్రి పదవికి రాజీనామా చేశారు. 57 ఏళ్ల సామ్రాట్ చౌదరి ప్రస్తుతం నితీష్ కుమార్ ప్రభుత్వంలో ఉప ముఖ్యమంత్రిగా బాధ్యతలు నిర్వర్తిస్తున్నారు. బీహార్‌లోని కీలక సామాజిక వర్గమైన కుష్వాహా (కోయిరీ) ఓబీసీ వర్గానికి చెందిన వ్యక్తి. రాష్ట్రంలో యాదవుల తర్వాత అతిపెద్ద వెనుకబడిన వర్గంగా ఉన్న కుష్వాహాల నుంచి ముఖ్యమంత్రిని ఎంపిక చేయాలని జేడీయూ కూడా ప్రతిపాదించినట్లు సమాచారం. ముఖ్యమంత్రి పదవికి రాజీనామా చేసిన నితీశ్ కుమార్ ఈ సందర్భంగా ఎక్స్ వేదికగా తన కీలక వ్యాఖ్యలు చేశారు. ఇకపై కొత్త ప్రభుత్వం బీహార్ అభివృద్ధి పనులను చూసుకుంటుంది. కొత్త ప్రభుత్వానికి నా పూర్తి సహకారం, మార్గదర్శకత్వం ఎల్లప్పుడూ ఉంటాయని పేర్కొన్నారు.

# అమరావతిలో క్వాంటమ్ విప్లవం:

## దేశంలోనే తొలి ఓపెన్ యాక్సెస్ కంప్యూటర్ కేంద్రం

మొదటి పేజీ తరువాయి

AQRF ప్రత్యేకత ఏమిటంటే ఇది కేవలం ప్రభుత్వానికో లేదా పెద్ద సంస్థలకో పరిమితం కాకుండా ఓపెన్ యాక్సెస్ మోడల్‌లో పనిచేస్తుంది. దీనివల్ల దేశవ్యాప్తంగా ఉన్న పరిశోధకులు, విద్యార్థులు, యువ స్టార్టప్ వ్యవస్థాపకులు నేరుగా క్వాంటమ్ కంప్యూటర్లను ఉపయోగించుకుని తమ ఆవిష్కరణలను పరీక్షించుకోవచ్చు. ఇది భారతదేశంలో డీప్-టెక్ విప్లవానికి నాంది పలుకుతుందని నిపుణులు భావిస్తున్నారు. సైబర్ సెక్యూరిటీ, డ్రగ్ డిస్కవరీ, ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ వంటి రంగాల్లో ఈ కేంద్రం కీలక పాత్ర పోషించనుంది.

మేక్ ఇన్ ఇండియా.. మేడ్ ఇన్ అమరావతి

ఈ ప్రాజెక్టు పూర్తిగా మేక్ ఇన్ ఇండియా నినాదంతో సాగడం విశేషం. విదేశీ సాంకేతికతపై ఆధారపడకుండా, మన దేశ శాస్త్రవేత్తలు, ఇంజనీర్ల భాగస్వామ్యంతో ఈ క్వాంటమ్ హార్డ్‌వేర్ మరియు సాఫ్ట్‌వేర్‌ను అభివృద్ధి చేస్తున్నారు. అమరావతిలో ఈ కేంద్రం ఏర్పాటు కావడం ద్వారా ఆంధ్రప్రదేశ్ గ్లోబల్ టెక్నాలజీ మ్యాప్‌లో మరోసారి హైలైట్ అవుతోంది. చంద్రబాబు నాయుడు చేపట్టిన ఈ చొరవ వల్ల వేలకోట్లలో పెట్టుబడులు రావడమే కాకుండా, హై-టెక్ రంగాల్లో యువతకు భారీగా ఉపాధి అవకాశాలు లభించనున్నాయి.

# ఇంటర్ రిజల్ట్స్ ఎఫెక్ట్..

## మూడు రోజుల్లో 13 మంది బలవన్మరణం!



**న్యూస్ డెస్క్, 14 ఏప్రిల్ (కెరటం న్యూస్):** తెలంగాణ ఇంటర్మీడియట్ ఫలితాలు విద్యార్థుల ఆత్మహత్యల కు కారణం అవుతున్నాయి. ఈ ఫలితాలు విడుదలైన నాటి నుంచి రాష్ట్రంలో విద్యార్థుల వరుస ఆత్మహత్యలు తీవ్ర ఆందోళన కలిగిస్తున్నాయి. పరీక్షల్లో ఫెయిల్ అయ్యామని మనస్తాపంతో గత మూడు రోజుల్లోనే రాష్ట్రవ్యాప్తంగా మొత్తం 13 మంది విద్యార్థులు బలవన్మరణానికి పాల్పడ్డారు. తాజాగా సంగారెడ్డి జిల్లాకు చెందిన రమేష్, నందిని, నిర్మల్ జిల్లాకు చెందిన మణివర్ధన్, భూక్యా ఆకాష్, సిద్దిపేట జిల్లాకు చెందిన పొట్ల ప్రత్యూషలు తమ ప్రాణాలను తీసుకున్నారు. చదువులో వెనుకబడ్డామన్న భయం, సమాజానికి ముఖం చూపలేమన్న ఆందోళనతో కన్నవారికి కడుపుకోత మిగిల్చి అనంతలోకాలకు వెళ్తుండటం చూసి ఆయా గ్రామాల ప్రజలు కన్నీటిపర్యంతమవుతున్నారు.

అంతకుముందు జరిగిన ఘటనల్లో హైదరాబాద్‌లోని వారసిగూడకు చెందిన కళ్యాణి, నాచారానికి చెందిన లక్ష్మితో పాటు మెదక్ జిల్లాకు చెందిన సాయిరాం, ఉట్నూర్‌కు చెందిన సౌజన్య, భూత్పూర్ మండలానికి చెందిన శ్రావణి, సూర్యాపేట జిల్లాకు చెందిన సౌజన్య, రంగారెడ్డి జిల్లాకు చెందిన అభియాదవ్ అనే విద్యార్థులు ఆత్మహత్య చేసుకున్నారు. ఈ వరుస ఘటనల నేపథ్యంలో విద్యావేత్తలు, మనస్తత్వ నిపుణులు తీవ్ర విచారం వ్యక్తం చేస్తున్నారు. పరీక్షలనేవి జీవితంలో ఒక భాగమే తప్ప, అవే జీవితం కాదని.. ఫెయిల్ అయిన విద్యార్థులకు తల్లిదండ్రులు మానసిక ధైర్యాన్ని ఇవ్వాలని వారు కోరుతున్నారు. ఒక్కసారి విఫలమైనంత మాత్రాన జీవితం ముగిసిపోదని, సప్లిమెంటరీ పరీక్షల ద్వారా తిరిగి విజయం సాధించే అవకాశం ఉందని విద్యార్థులకు హితవు పలుకుతున్నారు.

# సీఎం రేవంత్ రెడ్డిపై అవినీతి ఆరోపణలు

## ఘాటుగా రియాక్ట్ అయిన జగ్గారెడ్డి



**న్యూస్ డెస్క్, 14 ఏప్రిల్ (కెరటం న్యూస్):** ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిపై బీజేపీ నేతలు చేస్తున్న ఆరోపణలపై మాజీ ఎమ్మెల్యే జగ్గారెడ్డి తీవ్రంగా స్పందించారు. మంగళవారం జగ్గారెడ్డి గాంధీ భవన్‌లో మీడియాతో మాట్లాడారు. సీఎం రేవంత్ రెడ్డిపై బీజేపీ నేతలు చేస్తున్న ఆరోపణలకు విలువ లేదు. సమస్య గురించి చర్చించకుండా రేవంత్ రెడ్డిపై ఆరోపణలు చేయడం సరికాదు. మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డిపై సైతం ఇలాంటి ఆరోపణలే చేస్తున్నారు. కానీ ఆయన గురించిన సమాచారం పూర్తిగా ఇంకా నా దృష్టికి రాలేదని జగ్గారెడ్డి అన్నారు. సంగారెడ్డి ప్రాంతంలో పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి ఎలాంటి భూ దందాలు చేయలేదని స్పష్టం చేశారు. గతంలో నా మీద కూడా ఇలాంటి ఆరోపణలు చేశారు. 2014 తర్వాత నేను ఎక్కడ దొరుకుతానా అని తెగ ట్రై చేశారు. నేను ఎక్కడా అవకతవలకు పాల్పడినట్టు ఆధారాలు లభించకపోవడంతో నిరాశ చెందారని జగ్గారెడ్డి తీవ్ర వ్యాఖ్యలు చేశారు. కేసీఆర్ చేసిన ఒత్తిడి వల్ల ఏదో ఒకటి చేయాలని అధికారులు భావించారు. కానీ కుదరలేదని అన్నారు. డీలిమిటేషన్ వల్ల దక్షిణాదికి జరిగే అన్యాన్ని సీఎం రేవంత్ రెడ్డి వివరించారు. అది జీర్ణించుకోలేక రేవంత్ రెడ్డిని బీజేపీ నేతలు టార్గెట్ చేశారని జగ్గారెడ్డి మండిపడ్డారు.

# ఆర్టీసీని కాపాడుకుందాం.. సమ్మె విరమించండి

## మంత్రి పొన్నం ప్రభాకర్ కీలక పిలుపు



**న్యూస్ డెస్క్, 14 ఏప్రిల్ (కెరటం న్యూస్):** ఆర్టీసీ సంస్థను కాపాడుకోవాల్సిన బాధ్యత అందరిపై ఉందని, ప్రస్తుత పరిస్థితుల్లో సమ్మె నిర్ణయం సరైంది కాదని రాష్ట్ర రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ అన్నారు. ఈ మేరకు మంగళవారం ఆయన కీలక ప్రకటన విడుదల చేశారు. ఆర్టీసీ కార్మికుల సమస్యలను సామరస్యపూర్వకంగా పరిష్కరించేందుకు ప్రభుత్వం సిద్ధంగా ఉందని మంత్రి పొన్నం స్పష్టం చేశారు. ఆర్టీసీని ప్రభుత్వంలో విలీనం చేసే అంశంపై గత ప్రభుత్వం హడావిడిగా నిర్ణయం తీసుకుందని మంత్రి విమర్శించారు. ప్రస్తుతం ఈ అంశంపై ఆర్థిక శాఖ ముఖ్య కార్యదర్శి నేతృత్వంలోని ఉన్నత స్థాయి కమిటీ అధ్యయనం చేస్తోందని, సంస్థ ఆర్థిక స్థితిగతులను బట్టి కమిటీ నివేదిక ఇస్తుందని తెలిపారు. విలీనం, కార్మిక సంఘాల గుర్తింపు మినహా మిగిలిన అన్ని సమస్యలపై చర్చించడానికి తమ ప్రభుత్వం సిద్ధంగా ఉందని, తన తలుపులు ఎల్లప్పుడూ తెరిచే ఉంటాయని ఆయన హామీ ఇచ్చారు.

గతంలో ఉన్న రూ.1205 కోట్ల పీఎఫ్ బకాయిలను రూ.600 కోట్లకు, రూ.690 కోట్ల సీసీఎస్ బకాయిలను రూ.300 కోట్లకు తగ్గించామని మంత్రి ప్రభాకర్ తెలిపారు. ఇప్పటికే 2978 కొత్త బస్సులను ప్రవేశపెట్టామని, 1134 మందికి కారుణ్య నియామకాలు చేపట్టామని పేర్కొన్నారు. కొత్త ఉద్యోగ నియామకాల ప్రక్రియ కూడా చివరి దశలో ఉందన్నారు. ఉచిత బస్సు ప్రయాణం వల్ల ఆర్టీసీ ఉనికి ప్రశ్నార్థకం కాలేదని, పైగా 90కి పైగా డిపోలు ఇప్పుడు లాభాల్లో నడుస్తున్నాయని వెల్లడించారు. ఇటీవలే 2.1 శాతం డీఏ అమలు చేశామని, పీఆర్సీ అంశం కూడా పరిశీలనలో ఉందని మంత్రి వెల్లడించారు. ఆర్టీసీ సంస్థ పరిరక్షణ, ఉద్యోగుల సంక్షేమం, ప్రయాణికుల సౌలభ్యం అనే మూడు సూత్రాలతో తమ ప్రభుత్వం పని చేస్తోందని, కార్మికులు ప్రజల ఇబ్బందులను దృష్టిలో ఉంచుకుని సమ్మె ఆలోచన విరమించుకోవాలని పొన్నం ప్రభాకర్ విజ్ఞప్తి చేశారు.

# విద్యార్థులకు అలర్ట్... మే తొలి వారంలో టెన్త్ ఫలితాలు!

మొదటి పేజీ తరువాయి

ఇప్పటికే తెలుగు, హిందీ, ఇంగ్లీష్, మ్యాథ్స్ సబ్జెక్టులకు సంబంధించిన మూల్యాంకనం పూర్తయినట్లు సమాచారం అందుతోంది. ఇక సైన్స్, సోషల్ వాల్యుయేషన్ తో పాటు స్కానింగ్ ప్రక్రియ మిగిలి ఉంది. ఈ తతంగం మొత్తం ఈ నెల 25వ తేదీ లోపు పూర్తవుతుందని తెలుస్తోంది. ఈ లెక్కన మే మొదటి వారంలోనే తెలంగాణ పదో తరగతి పరీక్షా ఫలితాలు రిలీజ్ అవుతాయి. కాగా ఇప్పటికే తెలంగాణ రాష్ట్రంలో ఇంటర్ ఫలితాలు రిలీజ్ అయిన సంగతి తెలిసిందే.

# సీపీ సజ్జనార్‌ను కలిసి ఫిర్యాదు చేసిన మంగ్లీ




**న్యూస్ డెస్క్, 14 ఏప్రిల్ (కెరటం న్యూస్):** ప్రముఖ సినీ గాయని మంగ్లీ మైక్రో ఫైనాన్స్ వివాదం కేసు ప్రస్తుతం రాష్ట్రంలో హాట్ టాపిక్ గా మారింది. ఈ వ్యవహారంలో ఆమె మంగళవారం నగర సీపీ వి.సి. సజ్జనార్ ను కలిశారు. తనపై సోషల్ మీడియాలో, ఇతర వేదికల ద్వారా జరుగుతున్న తప్పుడు ప్రచారంపై ఆమె ఆయనకు ఫిర్యాదు చేశారు. ఎటువంటి ఆధారాలు లేకుండా అడ్వకేట్ సుబ్బారావు అనే వ్యక్తి తనపై దుష్ప్రచారాలకు పాల్పడుతున్నారని, దీనివల్ల తన వ్యక్తిత్వానికి భంగం వాటిల్లుతోందని ఆమె ఆవేదన వ్యక్తం చేశారు. గత కొంతకాలంగా ఉద్దేశపూర్వకంగా తనను లక్ష్యంగా చేసుకుని అసత్య ఆరోపణలు చేస్తున్న సదరు అడ్వకేట్‌పై కఠిన చర్యలు తీసుకోవాలని మంగ్లీ ఈ సందర్భంగా కోరారు.

# భారతరత్న డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ అందరివాడు

## గుంటుపల్లి శ్రీనివాసరావు





**ఖమ్మం బ్యూరో, కెరటం న్యూస్:** భారత రాజ్యాంగ నిర్మాత, భారతరత్న, సామాజిక న్యాయ సాధకుడు డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ 135వ జయంతి సందర్భంగా టీఎన్జీవోస్ యూనియన్ ఖమ్మం జిల్లా ఆధ్వర్యంలో ఘనంగా జయంతి వేడుకలు నిర్వహించారు. మహానీయుడి చిత్రపటానికి పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో యూనియన్ నాయకులు, ఉద్యోగులు, వివిధ సంఘాల ప్రతినిధులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షులు గుంటుపల్లి శ్రీనివాసరావు మాట్లాడుతూ, "డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ కేవలం ఒక మహానేత మాత్రమే కాదు, భారత ప్రజాస్వామ్యానికి పునాది వేసిన మహామేధావి. ఆయన రచించిన రాజ్యాంగం ప్రతి పౌరుడికి సమాన హక్కులు, స్వేచ్ఛ, న్యాయం కల్పించే దివ్యగ్రంథం. అంబేద్కర్ అందరివాడు... ఆయన ఆశయాలు ఒక్క వర్గానికే కాదు, సమస్త భారత సమాజానికే మార్గదర్శకం. సమానత్వం, విద్య, స్వాభిమానం, సామాజిక న్యాయం కోసం ఆయన చేసిన పోరాటం చరిత్రలో చిరస్థాయిగా నిలిచిపోతుంది. ప్రతి ఉద్యోగి, ప్రతి యువకుడు, ప్రతి పౌరుడు ఆయన చూపిన మార్గంలో నడిచి సమాజ అభివృద్ధికి తోడ్పడాలి. ఆయన సేవలకు మనమందరం రుణపడి ఉండాలి" అని అన్నారు.

టిఎన్జీవోస్ కేంద్ర సంఘం ఆర్గనైజింగ్ సెక్రటరీ జెడ్.ఎస్. జైపాల్ మాట్లాడుతూ, "డాక్టర్ అంబేద్కర్ గారి జీవితం నేటి యువతకు గొప్ప స్ఫూర్తి. ఎంతటి కష్టాలు ఎదురైనా విద్యతో, క్రమశిక్షణతో, పట్టుదలతో ఉన్నత శిఖరాలను అధిరోహిం చవచ్చని ఆయన నిరూపించారు. చదువుతోనే మనిషి బలపడతాడు, సంఘటిత శక్తితోనే సమాజం మారుతుంది, పోరాట స్ఫూర్తితోనే న్యాయం సాధ్యమవుతుంది అనే సందేశాన్ని ఆయన జీవితం చెబుతోంది. యువత అంబేద్కర్ గారి ఆశయాలను ఆచరణలో పెట్టి దేశ నిర్మాణంలో భాగస్వాములు కావాలి" అని పేర్కొన్నారు.

పాల్గొన్న నాయకులు మాట్లాడుతూ, అంబేద్కర్ గారు అణగారిన వర్గాల ఆత్మగౌరవ దీప్తిగా, మహిళల హక్కుల పరిరక్షకుడిగా, కార్మికుల సంక్షేమ దాతగా చేసిన సేవలు యుగయుగాల పాటు స్ఫూర్తిగా నిలుస్తాయని అన్నారు. ఈ సందర్భంగా ఆయన ఇచ్చిన "చదవండి... సంఘటితమవండి... పోరాడండి..." అనే సందేశాన్ని ప్రతి ఒక్కరూ జీవిత సూత్రంగా తీసుకోవాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమం లో టిఎన్జీవోస్ యూనియన్ ఖమ్మం జిల్లా కోశాధికారి వల్లపు వెంకన్న, ఉపాధ్యక్షులు ఎర్ర రమేష్, లలిత కుమారి, ఆర్గనైజింగ్ సెక్రటరీ పెద్దినేని రాధాకృష్ణ, పబ్లిసిటీ సెక్రటరీ యర్రమల్ల శ్రీనివాసరావు, రూరల్ యూనిట్ అధ్యక్షులు సైదులు, ఈసీ మెంబర్ విజయ, హాస్టల్ వెల్ఫేర్ ఆఫీసర్స్ ఫోరం అధ్యక్షులు కోటపాటి రుక్మారావు, మున్సిపల్ ఫోరం అధ్యక్షులు సుధాకర్, కార్యదర్శి శ్రీనివాసరావు, మెడికల్ ఫోరం అధ్యక్షులు సైదులు, మున్సిపల్ నాయకులు బుర్రి వెంకటేశ్వర్లు, పంచాయతీ సెక్రటరీ కార్యదర్శి వినోద్, టీఎన్జీవోస్ నాయకులు బిట్ట ప్రవీణ్, కె.దిలీప్ కుమార్, కె.విజయ్, వి.శంకర్ తదితరులు పాల్గొన్నారు.

# కేటీఆర్, మాజీ మంత్రులతో కలిసి డా బి ఆర్ అంబేద్కర్ కు ఎంపీ వద్దిరాజు నివాళులు





**హైదరాబాద్ బ్యూరో, కెరటం న్యూస్:** రాజ్యాంగ నిర్మాత, సామాజిక విప్లవకారులు, గొప్ప సంఘ సంస్కర్త, మహా తత్వవేత్త డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ 135వ జయంతి సందర్భంగా బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కే.టీ.రామారావు, రాజ్యసభ సభ్యులు వద్దిరాజు రవిచంద్ర, మాజీ మంత్రులు కొప్పుల ఈశ్వర్, తలసాని శ్రీనివాస్ యాదవ్, గంగుల కమలాకర్, వీ.శ్రీనివాస్ యాదవ్, ప్రభుత్వ మాజీ విప్ బాల్క సుమన్ తదితర ప్రముఖులు సచివాలయం సమీపాన ఆ మహనీయుని 125 అడుగుల కాంస్య విగ్రహాన్ని సందర్శించి పుష్పాంజలి ఘటించారు. ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు కేతిరెడ్డి వాసుదేవ రెడ్డి, గెల్లు శ్రీనివాస్ యాదవ్, ఆర్.వీ.మహేందర్, గజ్జెల నగేష్ తదితరులు పాల్గొన్నారు.



# ఖమ్మం తెలంగాణ భవన్‌లో ఘనంగా బాబాసాహెబ్ అంబేద్కర్ జయంతి



**ఖమ్మం బ్యూరో, కెరటం న్యూస్:** భారత రాజ్యాంగ నిర్మాత, భారతరత్న డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ 135వ జయంతి వేడుకలు ఖమ్మం జిల్లాలోని బిఆర్ఎస్ పార్టీ కార్యాలయం (తెలంగాణ భవన్) లో వైభవంగా నిర్వహించ బడ్డాయి. బిఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షులు మరియు ఎమ్మెల్సీ తాతా మధుసూదన్ ఆదేశానుసారం పార్టీ శ్రేణులు ఈ కార్యక్రమాన్ని ఘనంగా ఏర్పాటు చేశారు. నేడు తెలంగాణ భవన్‌లో జరిగిన ఈ వేడుకల్లో పార్టీ ముఖ్య నాయకులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు. తొలుత అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలలు వేసి, ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ బాబాసాహెబ్ అంబేద్కర్ ఆశయ సాధనకు ప్రతి ఒక్కరూ పునరంకితం కావాలని పిలుపునిచ్చారు. "ప్రపంచంలోనే అతిపెద్ద ప్రజాస్వామ్య దేశానికి అద్భుతమైన రాజ్యాంగాన్ని అందించిన మహనీయుడు అంబేద్కర్. దళితులు, గిరిజనులు మరియు అణగారిన వర్గాల అభ్యున్నతి కోసం ఆయన పడ్డ శ్రమ వెలకట్టలేనిది. తెలంగాణ రాష్ట్ర ఏర్పాటులో కూడా అంబేద్కర్ రాజ్యాంగంలో పొందుపరిచిన ఆర్టికల్ 3 ప్రాధాన్యత ఎంతో ఉంది," అని పేర్కొన్నారు. కుల వివక్ష లేని సమాజం కోసం అంబేద్కర్ గారు కలలు కన్నారని, ఆ దిశగా బిఆర్ఎస్ పార్టీ నిరంతరం కృషి చేస్తోందని తెలిపారు. "శిక్షించు, పోరాడు, సంఘటించు" అనే అంబేద్కర్ నినాదాన్ని స్ఫూర్తిగా తీసుకుని యువత ఉన్నత శిఖరాలను అధిరోహించాలని కోరారు. దళిత బంధు వంటి విప్లవాత్మక పథకాల ద్వారా అంబేద్కర్ ఆశయాలను నిజం చేస్తున్న ఘనత మన పార్టీకే దక్కుతుందని వారు ఉద్ఘాటించారు. జై భీమ్.. జై తెలంగాణ నినాదాలతో తెలంగాణ భవన్ ప్రాంగణం మారుమోగింది. ఈ కార్యక్రమంలో మాజీ జిల్లా లైబ్రరీ చైర్మన్ ఖమర్, జిల్లా మైనారిటీ అధ్యక్షులు తాజుద్దీన్, మండల పార్టీ అధ్యక్షులు బెల్లం వేణుగోపాల్, భాషబోయిన వీరన్న, కనగాల వెంకట రావు, మున్సిపల్ డిప్యూటీ ఫ్లోర్ లీడర్ మక్బూల్, ముఖ్య నాయకులు, ఉప్పల వెంకటరమణ, లీగల్ సెల్ బిచ్చాల తిరుమలరావు, ముత్యాల వెంకటప్పారావు, డోకుపర్తి సుబ్బారావు, పగడాల నరేందర్, మందడపు శంకర్, శీలంశెట్టి వీరభద్రం, బదావత్ బాలాజీ, వాసిరెడ్డి వెంకటేశ్వర్లు, లింగనబోయిన సతీష్, వాసిరెడ్డి భారతి, బోజెడ్ల రామ్మోహన్ రావు, బంక మల్లయ్య, మహమ్మద్ రఫీ, మంకెన రమేష్, ఉస్మాన్, షేక్ షకీన, బలుసు మురళీకృష్ణ, బాలు, నారమళ్ల వెంకన్న, షేక్ చందు, ఆసిఫ్, బురాన్, మరియ కుమారి, కొరివి ధనలక్ష్మి, దరిపెల్లి వీరబాబు, నెమలికొండ వంశీ, పొనుకుల కోటేష్ యాదవ్, మోహన్ రావు, పటేటి సాయి మరియు తదితర నాయకులు మరియు కార్యకర్తలు పాల్గొన్నారు.

# హనుమత్ నామస్మరణతో

## పులకించిన మంత్రి పొంగులేటి నివాసం



**కల్లూరు, కెరటం న్యూస్ ప్రతినిధి:** భక్తిశ్రద్ధలు... ఆధ్యాత్మిక పరిమళాల మధ్య కల్లూరు మండలం నారాయణపురం గ్రామం పులకించిపోయింది. తెలంగాణ రెవెన్యూ, గృహ నిర్మాణం, సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి స్వగృహంలో హనుమాన్ చాలీసా పారాయణ ఘట్టం అత్యంత వైభవంగా ఆధ్యాత్మిక చైతన్యాన్ని నింపుతూ సాగింది. మంగళవారం నాటి పవిత్ర ఘడియల్లో ఆంజనేయ స్వామి స్తోత్ర పారాయణంతో మంత్రి నివాసం ఆధ్యాత్మిక వేదికను తలపించింది. ఈ పవిత్ర కార్యక్రమంలో మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి ఆయన సతీమణి పొంగులేటి మాధురి పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. మంత్రి మాతృమూర్తి పొంగులేటి స్వరాజ్యం సమక్షంలో జరిగిన ఈ కార్యక్రమంలో సోదరుడు పొంగులేటి ప్రసాద్ రెడ్డి ఆయన సతీమణి శ్రీలక్ష్మి రెడ్డి దంపతులు భక్తితో పారాయణం చేశారు. కుటుంబ సభ్యులందరూ ఏకమై సామూహికంగా హనుమాన్ చాలీసా పఠిస్తుంటే ఆ ప్రాంతమంతా భక్తి పారవశ్యంలో మునిగిపోయింది. కేవలం ఆధ్యాత్మిక సాధనకే కాకుండా, లోక కళ్యాణార్థం, రాష్ట్ర ప్రజలందరి క్షేమం కోరుతూ ఈ పారాయణాన్ని నిర్వహించారు. "రామదూత" ఆశీస్సులతో రాష్ట్ర ప్రజలందరూ సుఖసంతోషాలతో ఉండాలని ఈ సందర్భంగా ప్రార్థించారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న కుటుంబ సభ్యులు, బంధుమిత్రులు స్వామివారి కృపకు పాత్రులయ్యారు.





# డా బీ ఆర్ అంబేద్కర్ కు ఘన నివాళులు





**ఖమ్మం టౌన్, కెరటం న్యూస్:** డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ జయంతి సందర్భంగా ఖమ్మం నగరంలో బి.ఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో పలు ప్రాంతాల్లో ఘనంగా నివాళులర్పించారు. జడ్పీ సెంటర్ వద్ద డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి స్మరించు కున్నారు. ప్రకాష్ నగర్ 28వ డివిజన్‌లోని ప్రొఫెసర్ జయశంకర్ పార్కు వద్ద అంబేద్కర్ విగ్రహానికి అంబేద్కర్ ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో నివాళులర్పించి సభ నిర్వహించారు. జహీర్‌పురా పంపింగ్ వెల్ రోడ్ సెంటర్‌లో అంబేద్కర్ యూత్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన విగ్రహానికి నివాళులు అర్పించారు. సూరేపల్లి ఉపేందర్, కూచిపూడి కిషోర్ ఆధ్వర్యంలో మజ్జిగ పంపిణి చేసారు. 31వ డివిజన్ పత్తి మార్కెట్ సెంటర్‌లో కిన్నెర నాగరాజు ఆధ్వర్యంలో జరిగిన ఉత్సవాల్లో పాల్గొని కేక్ కట్ చేసి ప్రజలను ఉద్దేశించి ప్రసంగించారు. బోస్ బొమ్మ సెంటర్‌లో పోతురాజు బాల ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమంలో మహిళలకు చీరలు పంపిణీ చేశారు. నాలుగో డివిజన్ బల్లేపల్లి సెంటర్‌లో బహుజన పూలే అంబేద్కర్ కమిటీ ఆధ్వర్యంలో అంబేద్కర్ గారి విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించి అనంతరం అన్నదాన కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఖమ్మం నగర బి.ఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు పగడాల నాగరాజు మాట్లాడుతూ, డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ రచించిన రాజ్యాంగం దేశ ప్రజలకు సమాన హక్కులు, సామాజిక న్యాయం అందించే గొప్ప పునాది అని పేర్కొన్నారు. బి.ఆర్ఎస్ పార్టీ ఎల్లప్పుడూ అంబేద్కర్ ఆశయాల సాధనకు కట్టుబడి ఉంటుందని తెలిపారు. మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ గుండాల కృష్ణ మాట్లాడుతూ, అంబేద్కర్ గారి సిద్ధాంతాలు సమాజానికి మార్గదర్శకాలు అని, సమానత్వం కోసం ఆయన చూపిన మార్గాన్ని అనుసరించడం ప్రతి ఒక్కరి బాధ్యత అని అన్నారు. మాజీ సుడా చైర్మన్ బస్సు విజయ్ కుమార్ మాట్లాడుతూ, అంబేద్కర్ గారు విద్యకు ఇచ్చిన ప్రాధాన్యతను గుర్తుచేసి, యువత విద్యతోనే ఎదగాలని సూచించారు. మాజీ గ్రంథాలయ చైర్మన్ ఖమర్ మాట్లాడుతూ, అంబేద్కర్ ఆలోచనలు అన్ని వర్గాల ప్రజలకు ప్రేరణగా నిలుస్తున్నాయని, సమానత్వ సమాజ నిర్మాణం కోసం ఆయన ఆశయాలను ఆచరణలో పెట్టాలని కోరారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్లు షేక్ మక్బూల్, నాగాండ్ల కోటి, పల్లా రోసిలిన్, బుర్రి వెంకట్, దండ జ్యోతి రెడ్డి, మాజీ మంత్రి పువ్వాడ అజయ్ కుమార్ పీఏ రవికిరణ్, మైనారిటీ సెల్ జిల్లా అధ్యక్షుడు తాజుద్దీన్, ఛాంబర్ ఆఫ్ కామర్స్ కార్యదర్శి మెంతుల శ్రీశైలం, నగర యువజన విభాగం అధ్యక్షుడు దేవ, దేవభక్తిని కిషోర్, దిగుమతి శాఖ అధ్యక్షుడు ఎర్ర అప్పారావు, కొప్పెర నరసింహారావు, దడాల రఘు, కనకం భద్రయ్య, బుర్రి వినయ్, కొల్లు పద్మ, ప్రచార కార్యదర్శి షకీనా అంబేద్కర్ యువజన సంఘాల నాయకులు, పార్టీ నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# ఆదర్శప్రాయుడు అంబేద్కర్

## టీఎన్జీవోస్ జిల్లా అధ్యక్షులు గుంటుపల్లి




**ఖమ్మం బ్యూరో, కెరటం న్యూస్:** భారతరత్న బాబాసాహెబ్ డాక్టర్ బి అర్ అంబేద్కర్ అందరికీ ఆదర్శప్రాయుడని టీఎన్జీవోస్ ఖమ్మం జిల్లా అధ్యక్షులు గుంటుపల్లి శ్రీనివాస్ రావు పేర్కొన్నారు కూసుమంచి మండలం జిజ్జులరావుపేట గ్రామంలో మంగళవారం ఏర్పాటుచేసిన కార్యక్రమంలో ముఖ్య అతిధిగా పాల్గొన్న అయన డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహాన్ని ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సభలో మాట్లాడుతూ ప్రపంచ మేధావిగా పేరుపొందిన అంబేద్కర్ అందరికి ఆదర్శప్రాయుడని కొనియాడారు. అక్కడకు హాజరైన వారందరికీ ఆయన అంబేద్కర్ జయంతి శుభాకాంక్షలు తెలియజేశారు. విగ్రహ ఏర్పాటుకు కృషి చేసిన కమిటీ సభ్యులను మరియు యువజన నాయకుడు కొరిపల్లి శ్రీనివాస్ గ్రామ సర్పంచ్ దాట్ల సతీష్ లను అభినందించారు. టీఎన్జీవో కేంద్ర సంఘం ఆర్గనైజింగ్ కార్యదర్శి జెడ్ జయపాల్ మాట్లాడుతూ విగ్రహం ఏర్పాటుతోపాటు సంరక్షించాల్సిన బాధ్యతను కమిటీ సభ్యులు గ్రామస్తులు తీసుకోవాలని సూచించారు. నామమాత్రపు విగ్రహావిష్కరణలు కాకుండా అంబేద్కర్ ఆశయాలు సాధన కోసం కృషి చేయాలని కోరారు. అస్పృశ్యత నుండి అత్యున్నత స్థాయికి చేరిన అంబేద్కర్ అందరికీ మార్గదర్శకుడని పేర్కొంటూ, ఆయన ఆశయాలు సాధన కోసం ప్రతి ఒక్కరూ చదువు, సమీకరణ, పోరాటం లక్షణాలను అలవర్చుకోవాలని పిలుపునిచ్చారు. ఈ సందర్భంగానే అయన కమిటీ సభ్యులును అభినందించారు. అసోసియేట్ అధ్యక్షులు కె దుర్గాప్రసాద్ మాట్లాడుతూ 135 వ జయంతి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు బిట్టా ప్రవీణ్ కుమార్ అన్న, నగర కోశాధికారి కొప్పుల దిలీప్ తదితరులు పాల్గొన్నారు.

# భారత రాజ్యాంగాన్ని మార్చాలని చూస్తే పుట్టగతులుండవు -సిఐటియు




**ఖమ్మం రూరల్, కెరటం న్యూస్:** కేంద్ర ప్రభుత్వం ప్రధాని నరేంద్ర మోడీ హోం మంత్రి అమిత్ షా కలిసి డాక్టర్ బిఆర్ అంబేద్కర్ రచించిన రాజ్యాంగాన్ని మార్చాలని చూస్తే పుట్టగతులుండవు అని సిఐటియు రాష్ట్ర కమిటీ సభ్యులు పెరుమాళ్ళ పల్లి మోహన్ రావు కేంద్ర ప్రభుత్వానికి హెచ్చరిక చేశారు. ఖమ్మం రూరల్ మండల లో సిఐటియు ఆధ్వర్యంలో డాక్టర్ బిఆర్ అంబేద్కర్ 135 వ జయంతి సభలు మండలం లో సిఐటియు అనుబంధ రంగాల ఆధ్వర్యంలో మంగళవారం జరిగినవి...వరంగల్ క్రాస్ రోడ్డు కార్ల షోరూం దగ్గర ఆల్ ఆటోమొబైల్ షోరూమ్స్ ఎంప్లాయిస్ అండ్ వర్కర్స్ యూనియన్ సిఐటియు ఆధ్వర్యంలో జరిగిన సభలో వక్తలు మాట్లాడుతూ భారత్ దేశంలో వున్న మొత్తం సమాజానికి అన్ని వర్గాల ప్రజలకు మేలు జరిగే విధంగా అంబేద్కర్ రాజ్యాంగాన్ని రచించారని , రాజ్యాంగంలో ఈ దేశంలో బ్రతకటానికి అనేక హక్కులు కల్పించారని ఈ సందర్భంగా గుర్తు చేశారు. నేటి పాలకులకు రాజ్యాంగాన్ని చిత్తశుద్ధి గా అమలు చేయకుండా మీనమేషాలు లెక్కించడం జరుగుతుంది అని విమర్శించారు. ఈ సభలో రైతు సంఘం జిల్లా నాయకులు వూరడి సుదర్శన్ రెడ్డి వ్యవసాయ కార్మికు సంఘం జిల్లా ఉపాధ్యక్షులు వడ్లమూడి నాగేశ్వరరావు మండల అధ్యక్షులు కారుమంచి గురవయ్య, తెలంగాణ ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు పెరుమాళ్ళ పల్లి శ్రీనివాసరావు తెలంగాణ గురుకులం ఉపాధ్యాయుల రాష్ట్ర అధ్యక్షుడు దూలం,యలయ్య, ఆటోమొబైల్స్ షోరూమ్స్ ఎంప్లాయిస్ అండ్ వర్కర్స్ యూనియన్ సిఐటియు జిల్లా అధ్యక్షులు నాగ శ్రీనివాసరావును ఉపాధ్యక్షులు బి.వెంటేశ్వరావు కోశాధికారి ప్రవీణ్, సహాయ కార్యదర్శి బిసి యువజన సంఘం జిల్లా ఉపాధ్యక్షులు జక్కుల,ప్రకాష్ గుగ్గిల వీరబాబు శ్రీకాంత్ నరేష్ గోవర్ధన్ వసంత బాబు గోపినాథ్ శేఖర్ మందా వీరబాబు నాగరాజు పి.వీరబాబు ,వై.రాంబాబు నక్క శ్రీరాములు మదు, లింగరాజు, బిల్డింగ్ వర్కర్స్ నాగేశ్వరరావు శ్రీను వెంకటేశ్వర్లు వీరయ్య హమాలి నాయకులు సుధాకర్ సోమయ్య చారి నాగయ్య తదితరులు పాల్గొన్నారు.

# కొండంత పని చేస్తున్నాం.. గడప గడపకూ చెప్పండి!

- అధికారం లేక విపక్షం విలవిల.. నిప్పు తొక్కిన కోతుల్లా ప్రవర్తన
- ఆర్థిక ఇబ్బందులున్నా ఇచ్చిన మాట నిలబెట్టుకుంటాం
- కాంగ్రెస్ కార్యకర్తల కృషితోనే ప్రజా పాలన సాధ్యం
- మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి ఉద్ఘాటన



**ఖమ్మం బ్యూరో, కెరటం న్యూస్:** "గత పాలకులు గోరంత చేసి కొండంత చెప్పుకున్నారు.. కానీ మన ప్రభుత్వం కొండంత అభివృద్ధి చేస్తున్నా ప్రజల్లోకి తీసుకెళ్లడంలో వెనుకబడి ఉన్నాం. కార్యకర్తలు నడుం బిగించి ప్రభుత్వం చేస్తున్న సంక్షేమాన్ని ప్రతి ఇంటికీ వివరించాలి" అని తెలంగాణ రెవెన్యూ, గృహ నిర్మాణం, సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి పిలుపునిచ్చారు. మంగళవారం ఖమ్మం జిల్లా కాంగ్రెస్ కార్యాలయంలో జరిగిన జిల్లా, నగర కాంగ్రెస్ నూతన కార్యవర్గ బాధ్యతల స్వీకరణ మహోత్సవంలో ఆయన మాట్లాడారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో తెలంగాణలో కొనసాగుతున్నది కార్యకర్తల ప్రభుత్వమని పొంగులేటి పేర్కొన్నారు. రాష్ట్ర ఆర్థిక పరిస్థితి సహకరించకపోయినా, పేదవాడి ముఖంలో చిరునవ్వు చూడాలనే తపనతో ఇచ్చిన ప్రతి హామీని నెరవేరుస్తున్నామని చెప్పారు. కార్యకర్తల కష్టం, పోరాట ఫలితంగానే నేడు మనం అధికారంలో ఉన్నామని, ఆ బాధ్యతను గుర్తెరిగి ప్రతి ఒక్కరూ పనిచేయాలని సూచించారు. పదేళ్లపాటు రాష్ట్రాన్ని ఏలిన వారు అధికారం కోల్పోవడాన్ని జీర్ణించుకోలేకపోతున్నారని మంత్రి విమర్శించారు. అధికారం పోయిందన్న కసితో నిప్పు తొక్కిన కోతుల్లా ఎగురుతున్నారని, వారి మాయ మాటలను ప్రజలు నమ్మే స్థితిలో లేరని ఎద్దేవా చేశారు. మనం చేసిన అభివృద్ధిని, అందిస్తున్న సంక్షేమాన్ని గడప గడపకూ వివరించగలిగితే కాంగ్రెస్ విజయ పరంపరను ఎవరూ అడ్డుకోలేరని ధీమా వ్యక్తం చేశారు. పీసీసీ అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్ సమక్షంలో జరిగిన ఈ కార్యక్రమంలో జిల్లా, నగర కాంగ్రెస్ నూతన కార్యవర్గ సభ్యులు ఉత్సాహంగా బాధ్యతలు చేపట్టారు. డీసీసీ అధ్యక్షులు నూతి సత్యనారాయణ గౌడ్ అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో ఉపముఖ్యమంత్రి భట్టి విక్రమార్క మల్లు, ఎంపీ రామసహాయం రఘురామ్ రెడ్డి, ఎమ్మెల్యేలు రామదాస్ నాయక్, మట్టా రాగమయి దయానంద్, కార్పొరేషన్ చైర్మన్లు, పార్టీ ముఖ్య నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# ఆధునిక భారతంలో మా దేవుడు డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్

## బీజేపీ జిల్లా నాయకులు గుండా ఉపేందర్ రెడ్డి



**ఖమ్మం టౌన్, కెరటం న్యూస్:** భారత రత్న, భారత రాజ్యాంగ నిర్మాత, భారత ప్రజాస్వామ్య సృష్టికర్త డాక్టర్ బీ ఆర్ అంబేద్కర్ గారి 135 వ జయంతి సందర్భంగా ఈ రోజు కూసుమంచి మండల కేంద్రంలో వారి విగ్రహానికి పూల మాలలతో ఘనంగా నివాళులు అర్పించడం జరిగింది. ప్రస్తుతం ప్రపంచ దేశాలు యుద్ధ భయాలతో అల్లాడుతుంటే ఒక్క భారత దేశం మాత్రమే నిశ్చలంగా., నిర్భయంగా ఉంది అంటే అత్యంత పకడ్బందీగా భారత రాజ్యాంగం ను అందించిన అంబేద్కర్ గారి చలువ మాత్రమే. ఆధునిక భారతంలో ప్రజాస్వామ పునాదులు వేసి భారత్ అభివృద్ధి లో తన భాగస్వామ్యం ఎప్పుడూ ఉంటుంది. మొన్నటి పంచాయతీ ఎన్నికల్లో మొట్ట మొదటిసారి విజయం సాధించడం జరిగింది అంటే అది కేవలం డాక్టర్ బీ ఆర్ అంబేద్కర్ గారి అడుగు జాడల్లో నడవడం వలన మాత్రమే.

డాక్టర్ బీ ఆర్ అంబేద్కర్ గారి అడుగు జాడల్లో నడవడం మాకు కొండంత బలాన్ని ఇస్తుంది. డాక్టర్ బీ ఆర్ అంబేద్కర్ గారి ఆశయ సాధన కోసం నిరంతరం పోరాడుతాం. వారి మార్గ నిర్దేశనంలో, అడుగు జాడల్లో నడుస్తూ, బడుగు బలహీన వర్గాల కోసం పేద ప్రజల అభ్యున్నతి కోసం నిరంతరం పోరాడుతాం, ఆ ప్రయత్నం లో కొడితే పడతాం, చంపితే చస్తాం కానీ వారి భావజాలాన్ని మాత్రం వదిలేది లేదు. కూసుమంచి మండల కేంద్రంలో ప్రధాన రహదారిపై పైన వారి కాంస్య విగ్రహాన్ని ఏర్పాటు చేసి, వారి ఆశయ సాధన కోసం నిరంతరం పాటుపడతాం. డాక్టర్ బీ ఆర్ అంబేద్కర్ గారి జయంతి సందర్భంగా వారికి ఘనంగా నివాళులు అర్పించిన వారిలో కూసుమంచి ఐదవ వార్డు సభ్యులు శ్రీమతి మంద నవ్య చంద్రశేఖర్ గౌడ్, వీరు, దమల్లా కోటి, మంద చంద్రశేఖర్ గౌడ్, పిట్టల వేణు తదితరులు ఉన్నారు.

# ముచ్చటగా ముగ్గురు పొంగులేటి ఇంట సందడి



**ఖమ్మం బ్యూరో, కెరటం న్యూస్:** మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి నివాసం మంగళవారం ఆత్మీయ కలయికకు వేదికైంది. మంత్రి ఆహ్వానం మేరకు ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క, పీసీసీ అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్ ఆయన గృహానికి విచ్చేశారు. ముఖ్య నేతలందరూ ఒకే చోట చేరి తేనీటి విందును ఆస్వాదిస్తూ సరదాగా పిచ్చాపాటిగా ముచ్చటించారు. ఎంతో హుషారుగా, ఆప్యాయంగా సాగిన ఈ భేటీలో ఎంపీ రామసహాయం రఘురామ్ రెడ్డి, మాజీ ఎమ్మెల్సీ బాలసాని లక్ష్మీనారాయణ, జిల్లా కాంగ్రెస్ అధ్యక్షుడు నూతి సత్యనారాయణ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.


# అంబేద్కర్ చూపిన బాటలో అధికారులు ప్రజలకు న్యాయం చేయాలి– ఏలూరి శ్రీనివాసరావు




**ఖమ్మం టౌన్, కెరటం న్యూస్:** తెలంగాణ గెజిటెడ్ ఆఫీసర్ అసోసియేషన్ ఖమ్మం అధ్యక్ష కార్యదర్శులు కొంగర వెంకటేశ్వరరావు, మోదుగు వేలాద్రి అధ్యక్షతన రాష్ట్ర అధ్యక్షులు, టీజీఈ జెఎసి సెక్రటరీ జనరల్ శ్రీ ఏలూరి శ్రీనివాసరావు ముఖ్యఅతిథిగా , గెజిటెడ్ భవన్ నందు అంబేద్కర్ 135వ జయంతి కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించటం జరిగింది. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి, శ్రీ ఏలూరి శ్రీనివాసరావు గారు మాట్లాడుతూ, చైతన్యానికి నిలువుటద్దం, సామాజిక విప్లవానికి నిలువెత్తు రూపం డాక్టర్ భీమ్‌రావ్ రామ్‌జీ అంబేద్కర్ గారు సామాజిక సమస్యల విష వలయంలో చిక్కుకున్న సమాజాన్ని మేల్కొలిపి, సమానత్వపు వెలుగులను ప్రసాదించిన జ్ఞాన సూర్యుడు అంబేద్కర్ గారు కేవలం సామాజిక సంస్కర్త మాత్రమే కాదు, అద్భుతమైన ఆర్థికవేత్త కూడా, మనిషి ఎదుర్కొన్న సామాజిక సమస్యల వలన ఆర్థిక అవకాశాలను కూడా దెబ్బతీస్తుందని ఆయన విశ్లేషించారు. భారత రూపాయి సమస్యలపై ఆయన చేసిన పరిశోధనలే నేటి రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా ఏర్పాటుకు పునాదులు వేశాయి. 8 గంటల పని దినం, మహిళా కార్మికులకు ప్రసూతి సెలవులు, కనీస వేతనం వంటి హక్కులను కల్పించి, ఆర్థికంగా అణగారిన వర్గాల ఆర్థిక అభ్యున్నతికి బాటలు వేశారు. "బోధించు, సమీకరించు, పోరాడు" అనే నినాదంతో కోట్లాది మంది జీవితాల్లో ఆత్మగౌరవ జ్యోతిని వెలిగించిన మహనీయుడు బాబాసాహెబ్. ఆయన కన్న కలలు కన్న 'సమసమాజం' దిశగా అడుగులు వేయడమే మనం ఆయనకు ఇచ్చే అసలైన నివాళి అని ఆయన చూపించిన మార్గాన్ని ప్రతి ఒక్కరూ ఆచరించాలని, భారత రాజ్యాంగం ద్వారా ఉద్యోగులకు నాయకులకు ప్రజాస్వామ్యవాదులకు వచ్చిన అవకాశాలను ప్రజలకు న్యాయాన్ని అందించడంలో ముందు ఉండాలని సూచించారు. ఈ కార్యక్రమంలో టిజిఓ రాష్ట్ర ఎగ్జిక్యూటివ్ నెంబర్ కొండపల్లి శేషు ప్రసాద్,జిల్లా ట్రెజర్ సూరంపల్లి రాంబాబు, హౌస్ బిల్డింగ్ సొసైటీ కార్యదర్శి డాక్టర్ పి విజయకుమార్,జిల్లా కార్యవర్గ సభ్యులు జి రమేష్, కనపర్తి వెంకటేశ్వర్లు, హరీష్, తమ్మిశెట్టి శ్రీనివాస్, తాజుద్దీన్, మేకల గోపాలకృష్ణ, గుమ్మడి మల్లయ్య, పుష్పరాజ్, జి శంకర్, వెటర్నరీ సంఘం రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ ఎం రమేష్, 475 రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కొప్పిశెట్టి సురేష్, జిల్లా కార్యదర్శి వినోద్, రాష్ట్ర బాధ్యులు అంతోటి తిరుపతిరావు, మురళీకృష్ణ, క్రిష్ణ కిరీటి, ప్రిన్సిపాల్ సంఘం జిల్లా అధ్యక్షులు ఎం సింహాచలం, ఎల్ వెంకటేశ్వర్లు, అగ్రికల్చర్ అసోసియేషన్ అధ్యక్షులు భాస్కర్, అరుణ జ్యోతి, కోటేశ్వరరావు, ఎస్ బి కే నారాయణ రావు , నాగయ్య, ఉమామహేశ్వర్ రెడ్డి, గోపాలరావు, నాగేశ్వరరావు, అరుణ కుమారి, అగ్రి డాక్టర్స్ అసోసియేషన్ బాధ్యులు డాక్టర్ బాలాజీ, కిషోర్, లైబ్రరీ అసోసియేషన్ బాధ్యులు ఎం ప్రసాద్, ఫణి కుమార్, మోహన్, జిజెఎల్ఏ జిల్లా బాధ్యులు నాగేశ్వరరావు, TIGLA జిల్లా అధ్యక్షులు భరత్ సతీష్ రెడ్డి, 711 జిల్లా కార్యదర్శి కిషోర్, వినయ్, GLAT జిల్లా అధ్యక్షులు లింగ నాయక్, టి రామారావు, డాక్టర్స్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షులు డాక్టర్ బాబు రత్నాకర్, కళాశాల విద్య అసోసియేషన్ బాధ్యులు కే కిరణ్ కుమార్, బూరుగు శ్రీనివాస్, డాకూరి బంగారి, వెటర్నరీ డిపార్ట్మెంట్ నాగేశ్వరరావు, కోపరేటివ్ డిపార్ట్మెంట్ రిటైర్డ్ అధికారి బాలాజీ, డాక్టర్ బాబు జాన్, తదితర గెజిటెడ్ అధికారులు పాల్గొన్నారు.

# సమ్మెతోనే సమస్యలకు పరిష్కారం

## ఎస్.టి.యు. భద్రాద్రి జిల్లా అధ్యక్షుడు లాల్ మహమ్మద్




భద్రాద్రి జిల్లా బ్యూరో, కెరటం న్యూస్: పి.ఆర్.టి.యు టి.జి గత రెండు రోజులనుండి ఉపాధ్యాయ సమస్యల సాధనకు, ప్రభుత్వానికి వ్యతిరేకంగా చేస్తున్న నిరసన దీక్షకు మద్దతు తెలియజేయాలని పి.ఆర్.టి.యు. టిజి జిల్లా కమిటీ, ఎస్.టి.యు, భద్రాద్రి జిల్లా కమిటీని, ప్రత్యేకంగా ఆహ్వానించడమైనది. ఈ ఆహ్వానంలో భాగంగా.. హాజరై, ఎస్.టి.యు భద్రాద్రి జిల్లా అధ్యక్షుడు ఎండి.లాల్ మహమ్మద్ మాట్లాడుతూ.. ఉద్యోగ ఉపాధ్యాయులకు రావలసిన ఆరు డి.ఏ లు ప్రభుత్వం ఇంత వరకు ఇవ్వలేదని, భారతదేశం లోని ఏ రాష్టం లో కూడా ఈ విధంగా పెండింగులో లేవని , తెలంగాణ లోనే ప్రభుత్వం ఈ విధంగా చేయడం భావ్యంకాదని, గత మూడు సంవత్సరాలుగా ఈ ప్రభుత్వం పి.ఆర్.సి ఇవ్వకుండా ఉద్యోగ, ఉపాధ్యాయులను పట్టించుకోవడంలేదని, పెండింగ్ బిల్లులు కూడా రావడంలేదని, రిటైర్డ్ ఉద్యోగ, ఉపాధ్యాయులు వందలాది మంది చనిపోతున్నా.. గౌరవ హైకోర్టు కూడా మొట్టికాయలు వేసినా ఈ ప్రభుత్వంలో చలనం లేదు. తమ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే డి.ఏ, పి.ఆర్.సి. పెండింగ్ బిల్లులు వెంటనే ఇస్తామని, సి.పి.ఎస్ రద్దు చేస్తామని వాగ్దానం చేసి రెండున్నర సంవత్సరాలు దాటినా ఈ ప్రభుత్వం ఇచ్చిన మాట నిలబెట్టుకోలేదు. ఉపాధ్యాయులు సర్వే చేసిన డబ్బులు కూడా ఇంతవరకు ఇవ్వలేదు. 317 జి.ఓ ఇప్పుడు, అప్పుడు అంటూ ఉద్యోగ, ఉపాధ్యాయులను ఇబ్బందులు, కలగ జేయడం మంచిది కాదు. అన్ని ఉపాధ్యాయ సంఘాలు కలిసి కార్యాచరణ ప్రకటించి ఐక్యంగా ఉద్యమాలు చేస్తేనే మన సమస్యలకు పరిష్కారం లభిస్తుంది. టి.జి. ఆర్.టి.సి ని ఆదర్శంగా తీసుకొని సమ్మెకు వెళ్తేనే మన సమస్యలకు పరిష్కారం లభిస్తుంది. ప్రభుత్వం వెంటనే ఉద్యోగ, ఉపాధ్యాయ, పెన్షనర్లకు నెలకు రెండు వేలకోట్లు ఇవ్వాలని ఎస్.టి.యు భద్రాద్రి జిల్లా కమిటీ ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తున్నది. ఈ కార్యక్రమంలో కొత్తగూడెం కార్పొరేషన్ మేయర్ మూడ్. గణేష్, సి.పి.ఐ. జిల్లా అధ్యక్షుడు ఎస్.కె. సాబీర్ పాషా, ఎస్.టి.యు. భద్రాద్రి జిల్లా ప్రధాన కార్యదర్శి సి.హెచ. రమణ, పి.ఆర్.టి.యు టి.జి. రాష్ట్ర అధ్యక్షుడు, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, భద్రాద్రి జిల్లా అధ్యక్షుడు డి.వి, జిల్లా ప్రధాన కార్యదర్శి రవి, జిల్లా, మండల నాయకులు, ఉపాధ్యాయులు పెద్ద సంఖ్యలో ఈ నిరసన కార్యక్రమానికి హాజరైనారు.

# అంబేడ్కర్ ఆశయాలు పాటించండి

## -ఎస్జిపిఏటి జిల్లా అధ్యక్షులు పరిశపుల్లయ్య



**ఖమ్మం టౌన్, కెరటం న్యూస్:** అంబేద్కర్ చూపిన బాటలో పెన్షనర్ల హక్కుల సాధనకై పోరాటం సాగిస్తున్నామని, అంబేద్కర్ ఆశయాలు చిత్తశుద్ధి తో పాటించటమే అంబేద్కర్ కు నిజమైన స్మరణ అవుతుందని రాష్ట్ర ప్రభుత్వ పెన్షనర్ల సంఘం(ఎస్జిపిఏటి) జిల్లా అధ్యక్షులు పరిశపుల్లయ్య తెలిపారు. మంగళవారం నాడు ఎస్జిపిఏటి జిల్లా కార్యాలయం కృషిభవన్ లో రాజ్యాంగ రూపశిల్పి, భారతరత్న బిఆర్అంబేద్కర్ 135వ జయంతి ఘనంగా నిర్వహించారు. ముందుగా అంబేద్కర్ చిత్రపటానికి జిల్లా అధ్యక్షప్రధానకార్యదర్శులు పరిశపుల్లయ్య, రవికుమార్ లు పూలమాలతొ అలంకరించారు. దేశంలో ప్రజలందరికి సమాన హక్కులు, అట్టడుగు వర్గాలలో అక్షరాస్యత, మనిషిని మనిషిగా చూసే సమాజం కోసం అంబేద్కర్ కలలు కన్నారని వక్తలు రాయలరవికుమార్, అంజనరాజు, ప్రసాదరావు, వెంకటేశ్వర్లు పేర్కొన్నారు. కార్యక్రమంలో ఎస్జిపిఏటి జిల్లా నాయకులు కనపర్తి వెంకటేశ్వర్లు, తాడిఅంజలి, పెదమళ్ళసత్యనారాయణ, కొలికొండ శరత్ బాబు, బెల్లం రాధాకృష్ణ మూర్తి, ఊడుగు సుధాకర్, హుస్సేన్, చాపలమడుగుసుధాకర్, చీదిరాలవెంకటేశ్వరావు, ఆదినారాయణ, కృష్ణయ్య తదితరులు పాల్గొన్నారు.

# సంస్కృత సంభాషణ శిక్షణాతరగతులు ముగింపు



**ఖమ్మం ఎడ్యుకేషన్, కెరటం న్యూస్:** ఖమ్మం పట్టణంలోగల శ్రీరామకృష్ణవిద్యాలయంలో ఈ నెల 11వ తేది నుండి 14వరకు సంస్కృతభారతీ ఖమ్మం విభాగనిర్వహణలో సంస్కృత సంభాషణ శిక్షణా శిబిరం జరిగింది. ఈ శిబిరానికి పిల్లలనుండి పెద్దలవరకు అనూహ్యస్పందన లభించింది. సంస్కృతభాషని నేర్చుకునేందుకు అధికసంఖ్యలో పాల్గొన్నారు. ఖమ్మంజిల్లా ప్రధానాధ్యక్షులైన శ్రీ సోమరాజు రాంకిషన్ రావు గారి ఆధ్వర్యంలో ప్రారంభమైన ఈ శిక్షణాతరగతులను ప్రభాకరశర్మగారు, పద్మాంజలిగారు,సత్యవతి నిరంజనరావుగారు, రమణారెడ్డి తదితరులు తీస్కుని శిబిరాన్ని విజయవంతం చేసారు. చివరిరోజైన కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ప్రముఖ న్యాయవాది శ్రీ దేవకీ వాసుదేవరావుగారు మరియు ప్రముఖ సంస్కృతాంధ్ర లెక్చరర్, కవి, రచయిత శ్రీ అట్లూరి వెంకటరమణ గారు విచ్చేసారు. శ్రీ అట్లూరి వెంకటరమణ ఔత్సాహిక సంస్కృత అభ్యాసకులను ఉద్దేశించి అన్ని భాషలలో అమృత తుల్యమైన భాష సంస్కృతమని వారసత్వగా వేలాది సంవత్సరాలుగా ప్రకాశిస్తున్న భాషను నేర్చుకుని మరింతగా వ్యాప్తి చేయటానికి సిద్ధం కావాలని దిశానిర్దేశం చేసారు. వివిధ గ్రంథాల్లోని శ్లోకాలను ఉటంకిస్తూ భాష సొగసును వివరించారు.అనంతరం నిర్వాహకులు శ్రీ అట్లూరి వెంకటరమణను ఘనంగా సన్మానించారు..ఈ శిబిర నిర్వహణకు సహాయసహకారలందిచినందుకు శ్రీరామకృష్ణవిద్యాలయం ప్రధానాచార్యులైన శ్రీ సంతోష్ గౌతమ్ గారికి సంస్కృతభారతీ ప్రత్యేక కృతజ్ఞతలు ధన్యవాదాలు తెలియజేయడమైనది.

